www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 10 జనవరి 2023
5
వైఎస్ఆర్

ఇళ్ల నిర్మాణ పనుల్లో పురోగతి సాధించాలి

కడప : జగనన్న హౌసింగ్ కాలనీల నిర్మాణ పనుల్లో పురోగతి సాధించాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సభాభవన్ నుంచి జాయింట్ కలెక్టర్ సి.ఎం. సాయి కాంత్ వర్మ, జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, ట్రైనీ కలెక్టర్ రాహుల్ మీనా, హౌసింగ్ పి.డి. కృష్ణయ్య తో కలిసి ఆర్డీవోలు, నియోజకవర్గ స్థాయి, మండల స్థాయి, అధికారులతో జిల్లా కలెక్టర్ నేరుగా సమీక్షించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న సేవలు, సంక్షేమ పథకాలు ప్రజలకు సంతృప్త స్థాయిలో అందాలనే ప్రభుత్వ లక్ష్యం మేరకు ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పని చేయాల న్నారు. మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు లక్ష్య సాధన కోసం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి వారం ప్రగతి నివేదికలు అందజేయాలన్నారు. ప్రధానంగా జగనన్న హౌసింగ్ కాలనీల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలని పేర్కొన్నారు.

'మండలి' సందడి

- ఆశల పల్లకిలో సీనియర్ నేతలు
- మాజీమంత్రి పిఆర్, ద్వారకకు దక్కేనా
- సంక్రాంతి అనంతరం ఎన్నికల వేడి

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో శాసనమండలి ఎన్నికల సందడి మొదలైంది. జిల్లాకు చెందిన నలుగురు ఎమ్మెల్సీల్లో ఇద్దరు టిడిపి ఎమ్మెల్సీలతో పాటు పట్టభద్ర, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలకు మార్చిలో గడువు ముగియనుంది. అధికార పార్టీకి చెందిన సీనియర్ నాయకులకు కేటాయించాల్సి ఉంది. జమ్మలమడుగుకు చెందిన పిఆర్, రాయ చోటికి చెందిన ద్వారకానాథరెడ్డిలకు ఎటువంటి పద వులు కేటాయించలేదు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ టికెట్ పట్టుబట్టే అవకాశాలు ఉన్నాయి. సిట్టింగ్ ఎమ్మె ల్యేలను కాదని టికెట్ లభించడం కష్టసాధ్యమైన నేపథ్యంలో అధికార పార్టీ కత్తి మీద సాము చేయాల్సి ఉంది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో అమీ తుమీ తెల్చుకోవాలనే ఉద్దేశంతో ప్రతిపక్ష పార్టీలను ఒక్కటి చేసి ఎన్నికల గోదాలో సత్తా చాటాలనే తపిస్తున్న ప్రతిపక్ష టిడిపి ప్రయత్నాలు చేస్తున్న సంగతి తెలిసిందే. అసెంబ్లీ టికెట్ లభించని నేతలను గుర్తించి ఎమ్మెల్సీ పదవులను కేటాయించే చాణక్యాన్ని ప్రదర్శించాల్సి ఉంది. ఉమ్మడి జిల్లాకు చెందిన సీనియర్ నాయకులకు అవకాశం లభించే అవకాశం ఉందని అంచనాలు ఉన్నాయి.

ఆ ఇద్దరికి పదవులు వరించేనా!

ఉమ్మడి జిల్లాలోని జమ్మలమడుగుకు చెందిన మాజీ మంత్రి పి.ఆర్, రాయచోటికి చెం దిన మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి ఎమ్మెల్సీ పదవులు కేటాయించే అవకాశాలు ఉన్నాయనే వాదన వినిపిస్తోంది. వైసిపి అధికారంలోకి వచ్చిన ప్పటి నుంచి వీరిద్దరికీ ఎటువంటి నామినేటెడ్ పదవులు కేటాయించని నేపథ్యంలో తీవ్ర నిరుత్సాహాన్ని వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. కార్పొరేషన్ ఛైర్మన్ పదవుల భర్తీ సమయంలోనూ ఊరించి ఉసూరుమనిపించిన నేపథ్యంలో వీరికి విడతలో ఎమ్మెల్సీ పదవులు కేటాయించే అవ కాశాలు అధికంగా ఉన్నాయని చెప్పవచ్చు. లేని పక్షంలో 2024 సార్వత్రిక ఎన్నికల్లో తిరుగుబాటు జెండా ఎగురవేసే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సొంత జిల్లాలో పార్టీని సమైక్యంగా ముందుకు తీసుకెళ్లే క్రమంలో ఎమ్మెల్సీ పదవులను కేటాయించాల్సిన అనివార్య పరిస్థితి ఏర్పడింది. లేనిపక్షంలో జమ్మలమడుగు, రాయచోటి అసెంబ్లీ అభ్యర్థుల జయాపజయాలను ప్రభావితం చేయడం తథ్యమనే వాదన వినిపిస్తోంది. సార్వత్రిక ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థులను మినహాయించి ఎమ్మెల్సీ పదవుల నియామకాలను చేపట్టే అవకాశం ఉంది.

పట్టభద్ర, ఉపాధ్యాయ అభ్యర్థుల జోరు

ఉమ్మడి కడప జిల్లాలో ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎన్నికలకు కౌంట్‌డౌన్ మొదలవనున్న నేపథ్యంలో అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి, పిడిఎఫ్, ఇతర ఇండిపెండెంట్ అభ్యర్థులు ప్రచారం చేసుకుంటున్న సంగతి తెలిసిందే. వైసిపి అభ్యర్థుల విజ యానికి అందరి తోడ్పాటు అవ సరం. స్థానిక సం స్థల, గవర్నర్ కోటాల్లో ఎమ్మెల్సీ పదవుల కేటా యింపు వ్యవహారంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన ఆ వసరం ఉరుముతోంది. ఇప్పటికే పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు ప్రక్రియ పూర్తయిన సంగతి తెలిసిందే. రెండు నెలల ముందు నుంచే అభ్యర్థులు ప్రచారమూ చేపట్టిన సంగతి తెలిసిందే.

సంక్రాంతి తరువాత పోరు ఉధృతం

సంక్రాంతి పండుగ అనంతరం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారమూ తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉంది. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార వైసిపి పట్టభద్ర, ఉపాధ్యాయ ఎన్నికలకు జరిగిన పోరులో వెన్నపూస గోపాల్‌రెడ్డి పట్టభద్ర ఎమ్మె ల్సీగా సత్తాచాటుకున్న సంగతి తెలిసిందే. ఆయన ఐదేళ్ల పదవిలో ఉన్నప్పటికీ సామాన్యులకు ఉపయోగపడేలా ప్రయోజనాలు ఒనగూరిన నేపథ్యంలో సర్వత్రా వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఆయన కుమా రుడు వెన్నపూస రవీంద్రారెడ్డిని అభ్యర్థిగా ప్రకటి ంచిన నేపథ్యంలో గెలుపు అవకాశాలు తక్కువగా ఉన్నాయనే అంచనాలు వినిపిస్తున్నాయి. స్థానిక సంస్థల, గవర్నర్ కోటాలకు చెందిన నాలుగు ఎమ్మె ల్సీ పదవుల కేటాయింపుల్లో తగిన జాగ్రత్తలు తీసు కోని పక్షంలో అధికార వైసిపి బోల్తాపడే అవకాశాలు పుష్కలముగా ఉన్నాయనే వాదన వినిపిస్తోంది.

అభ్యంతరాలు తెలియజేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి - కడప

జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి తుది జాబితాలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఓటరు వారీగా ఫారం-7 ద్వారా తెలియజేయాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేశారు. సోమవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల తుది జాబితాలో అభ్యంతరాల నమోదు విషయమై జిల్లాలోని అన్ని పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల తుది జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘం గత ఏడాది డిసెంబర్ 30న విడుదల చేసిందన్నారు. వచ్చిన అభ్యంతరాలను ంండల తహశీల్దార్లు పరిశీలించి, విచారిస్తారని చెప్పారు. ఓటరు జాబితాలో ఇంకా పేరు నమోదు కానీ అర్హులైన అభ్యర్థులు గ్రాడ్యుయేట్స్ అయితే ఫారం-18, ఉపాధ్యాయులు అయితే ఫారం-19 ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ ప్రక్రియ ఎన్నికల తేదీ ఖరారు అయినంత వరకు కొనసాగుతుందని చెప్పారు. ఇంకా ఏవైనా అభిప్రా యాలను, ప్రతిపాదనలను, అభ్యంతరాలను అందజేయాలని కలెక్టర్ ప్రజా ప్రతి నిధులకు తెలిపారు .కార్యక్రమంలో డిఆర్వో గంగాధర్ గౌడ్, కలెక్టరేట్ సూపరిం టెండెంట్ శివారెడ్డి, పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

వివిధ పార్టీల నాయకులతో మాట్లాడుతున్నకలెక్టర్ విజయ్‌రామరాజు

క్రీడా స్ఫూర్తితో ఆడాలి : ఎస్‌పి

కడప అర్బన్ : క్రీడాస్ఫూర్తితో ఆటల్లో పాల్గొనాలని, గెలుపోటములు ముఖ్యం కాదని ఎస్‌పి అన్బురాజన్ పేర్కొన్నారు. జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో కానిస్టేబుల్ నుంచి డిఎస్‌పి స్థాయి వరకు పాల్గొనే జిల్లా పోలీసు గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ 2023ను ఆయన స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో ప్రారంభించారు. ప్రారంభ సూచకంగా బెలూన్‌లు, పావురాలు ఎగరేశారు. జిల్లాకు చెందిన జాతీయ స్థాయి హాకీ క్రీడాకారుడు, ఎ.ఆర్ హెడ్ కానిస్టేబుల్ ఎం.ఎస్ విజయ భాస్కర్ ఒలింపిక్ కాగడాను ఎస్‌పికి అందచేయగా పోలీస్ పెరేడ్ మైదానంలోని జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. పోటీల్లో కడప, ప్రొద్దుటూరు, పులివెందుల, జమ్మలమడుగు, మైదుకూరు, సబ్ డివిజన్‌లతో పాటు డిఎఆర్ జట్టుకు చెందిన క్రీడాకారులు మార్చ్ పాస్ట్ నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు ఎస్‌పి (పరిపాలన) తుషార్ డూడి, ప్రొద్దుటూరు ఎఎస్‌పి ప్రేర్ణా కుమార్, ఎఆర్ అదనపు ఎస్‌పి ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణా రావు, ఎఆర్ డిఎస్‌పి రమణయ్య, కడప డిఎస్‌పి బి.వెంకట శివారెడ్డి, మైదు కూరు డిఎస్‌పి వంశీధర్ గౌడ్, పులివెందుల డిఎస్‌పి శ్రీనివాసులు, ఫ్యాక్షన్ జోన్ డిఎస్‌పి చెంచుబాబు, పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, అసోసియేషన్ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బైజూస్ ఒప్పందం రద్దు చేయాలి : యుటిఎఫ్

కడప అర్బన్ : కార్పొరేట్ విద్యా సంస్థ బైజూస్‌కి విద్యారంగాన్ని అప్పగిస్తూ చేసుకున్న ఒప్ప ందాన్ని రాష్ట్ర ప్రభుత్వం పునః పరిశీలించాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మిరాజా డిమాండ్ చేశారు. ఖాజీపేట మండలం సర్వసభ్య సమావేశం యుటిఎఫ్ జిల్లా కార్యాల యంలో మండల అధ్యక్షులు సుబ్బారెడ్డి అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీ రాజా మాట్లాడుతూ ఉపాధ్యాయునికి ప్రత్యామ్నాయం టెక్నాలజీ కాదని, టెక్నాలజీ బోధనకు సహాయకారిగానే ఉంటుందని తెలిపారు. ఇంతవరకు విద్యాబోధనలో ప్రావీణ్యం లేని బైజూస్ ట్యూషన్ సెంటర్స్ మాత్రమే నడిపే సంస్థకి రాష్ట్ర విద్యారంగంలో బోధన చేయించడాన్ని యుటిఎఫ్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని పేర్కొన్నారు. ట్యాబ్‌లలో ఉన్న కంటెంట్, ఉపాధ్యాయులు చెప్పే పాఠాలకు తేడా వల్ల విద్యార్థులు గందరగోళానికి గురవుతున్నారని చెప్పారు. యూటియఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ ఎన్‌సిఇఆర్‌టి వారు రూపొందించిన గణితం అత్యంత ప్రామాణికంగా ఉందని నిరూపించిందని, ఎన్‌సిఇఆర్‌టి పేరుతో సిబిఎస్‌ఇ సిలబస్‌ను ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. సిపిఎస్ రద్దుచేసి ఒపిఎస్‌ను అమలు చేయాలని, మున్సిపల్ ప్రధానో పాధ్యాయులకు డిడిఓ పవర్స్ ఇచ్చి పాత బకాయిలు వెంటనే చెల్లించాలని తీర్మానాలు చేశారు. సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న లక్ష్మిరాజా

పోటీని తట్టుకునేలా విద్యాబోధన

-వైవీయూ నూతన విసి ఆచార్య జింక రంగజనార్ధన

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రపంచ పోటీని తట్టుకుని నిలబడేలా విశ్వవిద్యాలయయాలయంలో చదివే విద్యార్థులు, బోధించే అధ్యాపకులు నిలవాల్సి ఉందని యోగివేమన విశ్వవి ద్యాలయం విసి ఆచార్య జింక రంగ జనార్ధన్ ఉద్ఘాటిం చారు. సోమవారం యోగివే మన విశ్వవిద్యా లయం విసిగా ఆచార్య ఆయన బాధ్యతలు స్వీకరించారు. రిజిస్టర్ ఆచార్య వై.పి. వెంకట సుబ్బయ్య, ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి, ప్రొద్దుటూరు వైవీయూ వైఎస్ఆర్ ఇంజినీరింగు కళాశాల ప్రిన్సిపల్ నాగరాజు, పాలక మండలి సభ్యులు ఆచార్య పద్మ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. వివిధ విభాగాల డీన్లు ఆచార్య టి.శ్రీనివాస్, ఆచార్య షావలీఖాన్, ఆచార్య రామప్రసాద్ రెడ్డి, ఆచార్య కంకణాల గంగయ్య, ఆచార్య సుబ్బరాయుడు, సీఈ ఆచార్య ఎన్. ఈశ్వరరెడ్డి, ఆచార్య విజయరాఘవ ప్రసాద్, ఆర్కిటెక్చర్ విశ్వ విద్యాలయ రిజిస్టర్ ఆచార్య సురేంద్ర నాథరెడ్డి, ప్రొద్దుటూరు ఇంజనీరింగ్ కళాశాల డీన్ రమణయ్య, జయచంద్రారెడ్డి, విశ్వవిదాలయ ఇంజినీరు రాజశేఖరెడ్డి, పీఆర్సెల్ సంచాలకులు డా. ఎస్వీ సుబ్బారెడ్డి, విశ్వవి ద్యాలయ అధ్యాపకుల సంఘం ప్రతినిధులు, ఆచార్యులు, సహాయ, సహ ఆచార్యులు, అకడమిక్ కన్సల్టెంట్లు, బోధనేతర సిబ్బంది విసిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వి సి మాట్లాడుతూ విసి గా బాధ్యత ఇచ్చిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి, విద్యామంత్రి బొత్స సత్యనారాయణ, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ హేమచంద్రారెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీకి కృతజ్ఞతలు తెలిపారు. అనంతపురానికి చెందిన తాను విద్యాభ్యాసం మొత్తం ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే పూర్తి చేశానని చెప్పారు. వైవీయూ గురించి ఇప్పటికే అధ్యయనం చేశానన్నారు. రానున్న రోజుల్లో పరిశోధన నైపుణ్యతల కూడిన శిక్షణ ఇచ్చేలా, అవసరమైన మౌళిక వసతులు సమకూర్చుతామని చెప్పారు.

మాట్లాడుతున్న నూతన విసి జింక రంగ జనార్ధన

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

బద్వేలు: అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని స్థానిక తహశీల్దార్ కార్యాల యం వద్ద అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూ నియన్(సిఐటియు) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు హుస్సేనమ్మ, సుభాషిణమాట్లాడుతూ అంగన్వాడీ, మినీ అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు గర్భిణులు, చిన్నారులు, బాలింతలకు అనేక రకాల సేవలు చేస్తున్నారని చెప్పారు. కరోనా సమయంలోనూ ఇంటింటికి తిరిగి గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పోషకాహారాన్ని అందించారని చెప్పారు. అలాంటి కార్మికులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయని పేర్కొన్నారు. తక్కువ వేతనాలిస్తూ వెట్టి చాకిరి చేయిస్తున్నావని వాపోయారు. నెలకు కనీస వేతనం రూ.26 వేలు, పిఎఫ్, ఈఎస్‌ఐ సదు పాయం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కె.నాగేంద్రబాబు, అంగన్వాడీ యూని యన్ బద్వేల్ ప్రాజెక్టు నాయకురాలు ఎం.విజయమ్మ, కె.వి సుభాషిని, మంజుల, అనురాధ, శోభదేవి, పి. సుజాత, ఎం. రాజేశ్వరి, వి.కృష్ణవేణి, ఎస్.అరుణ కుమారి, కె. ఉమాదేవి యస్. దివ్యలత మరో 20 మంది పాల్గొన్నారు.

ప్రయోజనాలను చేకూర్చాలి

కడప : జిల్లా అవసరాలను గుర్తించి ప్రజలకు ప్రయోజనాలు చేకూర్చడంలో సామాజిక బాధ్యతలో తమవంతు భాగస్వాములు కావాలని కార్పొరేట్ పరిశ్రమల ప్రతినిధులకు కలెక్టర్ వి.విజయ్ రామరాజు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో సిఎస్ఆర్ (కార్పొరేట్ సోషియల్ రెస్పాన్సిబులిటీ) పథకంలో భాగంగా భాగస్వామ్య పరిశ్రమల ప్రతినిధులతో సమావేశాన్ని ఏర్పా టు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎక్కడయితే కార్పొరేట్ పరిశ్ర మలు నడుస్తున్నాయో అక్కడి ప్రాంతాలను అభివృద్ధి చేసే భాధ్యతను కూడా పరిశ్రమల యాజమాన్యాలు దృష్టిలో పెట్టుకోవాలన్నారు. జిల్లాలో ముఖ్యంగా ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వ, ప్రజాప్రతినిధుల సమన్వ యంతో అవసరమైన చోట మౌలిక సదుపాయాల కల్పనకు ముందుకు రావాల న్నారు. . కార్యక్రమంలో సిపిఒ వెంకట్రావు, జిల్లా పరిశ్రమల శాఖ జీఎం జయలక్ష్మి, సంప్రదాయేతర ఇంధన వనరుల శాఖ జిల్లా కో ఆర్డినేటర్, జిల్లాలోని పలు పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

వల్లూరు : క్రీడలతో మానసిక ఉల్లాసం కల్గుతుందని ఎస్‌ఐ విష్ణువర్ధన్ పేర్కొన్నారు. మండలంలోని అక్షింతరాయపల్లి ప్రీమియర్ లీగ్ ఆధ్వర్యంల క్రికెట్ టోర్నమెంట్ పోటీలు సోమవారం ఎస్‌ఐ టాస్ వేసి ప్రారంభించారు. మొదటిగా వల్లూరు - తప్పెట్ల గ్రామాలకు మధ్య పోటీ సాగింది. తొలుత బ్యాటింగ్ చేసిన తప్పెట్ల జట్టు పది ఓవర్లలో 70 పరులు చేసింది. వల్లూరు జట్టు 6.3 ఓవర్లకు 71 పరుగులు చేసి విజయం సాధించింది. కార్యక్రమంలో క్రీడాకారులు , కెప్టెన్ మహబూబ్ బాషా, గౌస్, యల్లారెడ్డి, వెంకటేష్, వీరారెడ్డి, సాయి, సర్దాం, ఇస్మాయిల్, క్రీడాకారులు పాల్గొన్నారు.

వైసిపి పాలనలో దౌర్జన్యాలు అధికం

పోరుమామిళ్ల టౌన్ : వైసిపి పాలనలో దళితులపై దాడులు, దౌర్జన్యాలు ఎక్కువయ్యాయని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఎస్‌సిసెల్ అధికార ప్రతినిధి దానం పేర్కొన్నారు. సోమవారం టిడిపి నియోజకవర్గ ఎస్‌సి సెల్ ప్రతినిధుల సమావేశం కాశినాయన మండల టిడిపి సీనియర్ నాయకులు మద్దూరు ఏసయ్య ఆధ్వర్యంలో పోరుమామిళ్లలో నిర్వహించారు. ఈ సందర్భంగా దానం మాట్లాడుతూ దళితులపై వైసీపీ నాయకుల దాడులు, ధమనకాండ, హత్యల ఈ నేపథ్యంలో ఈనెల 10న చలో కావలికి పిలుపునిచ్చామని, దళితులందరూ పాల్గొన్నాలని కోరారు. సమావేశంలో పోరుమామిళ్ల ఎస్సీ సెల్ అధ్యక్షులు మాగిపోగు సత్యరాజ్, బి కోడూరు ఎస్సీ సెల్ నాయకులు కె. చిన్నయ్య, జాలా ఆనందరావు, కాశి నాయన మండలం ఎస్సీ సెల్ నాయకుడు బాల ఓబయ్య, వై.ప్రసాదరావు, ఉల్లాజీ, వెంకటయ్య పాల్గొన్నారు.

250 మందికి దుస్తులు పంపిణీ

పోరుమామిళ్ల : మండలంలోని రంగసముద్రం పంచాయతీ ఎస్‌సి, ఎస్‌టి హాస్టళ్లకు చెందిన 250 మంది విద్యార్థులకు ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ వ్యవస్థాపకులు థామస్‌రెడ్డి, గీత ఏరువ సహకారంతో సంస్థ ప్రతినిధులు చిత్తా గిరి ప్రణీత్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి సోమవారం దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రిస్మస్ నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగలను పురస్కరించుకొని సంస్థ ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ చేస్తు న్నామని చెప్పారు. దుస్తులు అందుకున్న విద్యార్థులు సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు, హాస్టళ్ల యాజమాన్యం పాల్గొన్నారు.

పింఛన్ల ఘనత వైసిపిదే : ఎమ్మెల్యే

వల్లూరు : రాష్ట్రంలో 64 లక్షల మందికి పింఛన్లు అందించే ఘనత వైసిపి ప్రభుత్వం దేని కమలాపురం నియోజకవర్గం శాసనసభ్యులు రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన నూతన పింఛన్ల కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా సంక్షేమాలు అందించే ఘనత ఒక వైసీపీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కే సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ అబ్బిరెడ్డి వీరారెడ్డి, వైసిపి రాష్ట్ర పంచాయతీరాజ్ ప్రధాన కార్యదర్శి శివ కుమార్‌రెడ్డి , వైసిపి యూత్ స్టేట్ జనరల్ సెక్రెటరీ ఇందిరెడ్డి శంకర్ రెడ్డి , పంచాయతీ సర్పంచులు, సర్పంచులు, ఎంపిడిఒ జుబేదా, ఇఒపిఆర్‌డి ప్రసాద్, సచివాలయ సిబ్బంది, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

వామపక్ష భావజాలం ఉన్న వారిని ఎన్నుకోవాలి

ప్రజాశక్తి- పోరుమామిళ్ల టౌన్

ఉపాధ్యాయ, పట్ట భద్రుల ఎన్నికల్లో వామపక్ష భావ జాలం ఉన్న వారికే పట్టం కట్టి చట్టసభలకు పంపాలని పలు వురు కోరారు. ఎంఎల్‌సి ఎన్నికల్లో భాగంగా పిడిఎఫ్ అభ్యర్థి డాక్టర్ పోతుల నాగ రాజుకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. అనంతరం వివేకానంద భవనంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీని ఏ ఒక్కటీ నెరవేర్చిన పాపాన పో లేదని వాపోయారు. ఎంఎల్‌సి ఎన్నికల్లో అధికార ప్రతిపక్షం బలపరిచిన వ్యక్తికి ఓట్లు వేస్తే మన గొంతును మనమే నొక్కకున్నట్లు అవుతుం దన్నారు. అధికారపక్షాన్ని ప్రశ్నించలేని ప్రేక్షక పాత్ర వహించాల్సి వస్తుందని తెలిపారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యప రిష్కరిం చడంలో, జాబ్ క్యాలెండర్ ప్రకటించడంలో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ పూర్తిగా విఫలం చెందారని పేర్కొన్నారు. 2.32 వేల ఉద్యోగాలు రాష్ట్రంలో ఉన్నట్లు పాదయాత్రలో చెప్పిన సీఎం వాటి గురించి ఊసే లేదన్నారు. ఉపా ధ్యాయ, విద్యా రంగాలను నిర్వీర్యం చర్యలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. రాజ్యాంగ విలువలకు కట్టుబడి పనిచేసే వాముపక్ష భావజాలం ఉన్న వ్యక్తులకు చట్టసభలు పంపాలని, అప్పుడే చట్టసభల, సమాజ నిర్మాణంలోనూ, ఉద్యోగ హక్కుల విషయంలోనూ పరిష్కారాలు దొరుకుతాయని తెలియ జేశారు. సమావేశంలో కె. చెన్నయ్య, యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ మెంబర్, రామమూర్తి, కార్యవర్గ సభ్యులు, సిహెచ్ వీరయ్య, ఎపిటిఎఫ్ కౌన్సిల్ సభ్యులు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్. భైరవ ప్రసాద్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అభ్యర్థి పోతుల నాగరాజు

సమస్యలు పరిష్కరించండి

కడప : ఇండియా అసెస్మెంట్ యాప్‌తో పిఇటిలు, ఫిజికల్ డైరెక్టర్లు పడుతున్న ఇబ్బందులుపై అవగాహన కల్పించాలని, సమస్యలను పరిష్కరించాలని, ఎస్‌జిఎఫ్ టోర్నమెంట్‌లకు వెళ్లే క్రీడాకారులకు రవాణా బత్యం, క్రీడా దుస్తులు ప్రభుత్వం తరపున ఇప్పించాలని కోరుతూ సోమవారం ఆర్‌ఐపిఈ భానుమూర్తి రాజుకు ఎపిపిఎస్ అండ్ ఎస్‌ఎపిడి అసోసియేషన్ ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భానుమూర్తి రాజుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి చిరు సన్మానం చేశారు. వినతి పత్రం సమర్పించిన వారిలో సాజిద్, నిత్య ప్రభాకర్, రమేష్ యాదవ్, విజయలక్ష్మి, సుబ్బమ్మ, వెంకటలక్ష్మి, ప్రవీణ్ కిరణ్,శ్రీకాంత్ రెడ్డి,అంకారావు ఉన్నారు.

సమాజంలో మార్పు తీసుకురావాలి

కడప : దారి తప్పిన సమాజంలో మార్పు తీసుక రావాల్సిన అవసరం ఎంతై నా ఉందని, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్ అన్నారు. కడప జిల్లా లోని చర్చిల సమస్యల పరిష్కారంతోపాటు దైవ సేవకుల సమ స్యలను ప్రభు త్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన చెప్పారు. సోమవారం నగర శివారులోని ఇందిరానగర్‌లో వున్న క్రీస్తు సంఘం చర్చిలో వైయస్సార్ కడప ఇండిపెండెంట్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోని యేషన్ అధ్యక్షులు కె.సుబ్బారాయుడు (ఫిలిప్) ఆధ్వర్యంలో సదస్సు నిర్వహి ంచారు. ఈ సందర్భంగా చార్లెస్ మాట్లాడారు. అనంతరం ముఖ్య అతిథు లకు శాలువాలు, బొకేలతో అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అసోసియేషన్ వైస్ ప్రెసి డెంట్ ఎం.సి. యేసయ్య, మిషనరీ కౌన్సిల్ చర్చి ప్రెసిడెంట్ పాలగిరి జాన్సన్, రిటైర్డ్ టీచర్ క్రిస్టఫర్ జాన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పెనుబాల ఓబులేసు, పాస్టర్లు లక్ష్మి నారాయణ, దొరస్వామి, ఆనందరావు, రాజశేఖర్, అజరయ్య, జిల్లాలోని అన్ని మండలాల దైవ సేవకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చీకటి చార్లెస్

ఆత్మ విశ్వాసం పెంచేవి క్రీడలు

వల్లూరు : యువత ఆరోగ్యంతో పాటు ఆత్మ విశ్వాసంతో ఉండటానికి క్రీడలు అవసరమని సిఎస్ ఎస్ఆర్ఎస్ ఆర్ఆర్ ఎం డిగ్రీ కళాశాల కరస్పా ండెంట్ రాజగోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం జాతీయ యువజన దినోత్స వం సందర్భంగా వాలీబాల్ పోటీలు స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు క్రీడా మాదితుల శాఖ మదర్ తెరిసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి మణికంఠ మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో ప్రతిభ ఉన్న యువకులను ప్రోత్సహించటం కోసం వాలీబాల్ పోటీలు నిర్వహించామని తెలిపారు. వాలీబాల్ పోటీలు విజేత కమలాపురం కింగ్స్ నగదు బహుమతితో పాటు ట్రోఫీని అందించారు.



విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న కరస్పాండెంట్

రేపు సంక్రాంతి ముగ్గుల పోటీలు

కడప అర్బన్ : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఈనెల 11న డివైఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు డివైఎఫ్ఐ నగర కార్యదర్శి డి.ఎం. ఓబులేసు, ఐద్వానగర కార్యదర్శి జమీల తెలిపారు. సోమవారం డివైఎఫ్ఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలను పురస్కరించుకుని డివైఎఫ్ఐ, ఐద్వా, ఎస్ఎఫ్ఐ సంయుక్తంగా ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. రామకృష్ణ నగర్‌లో నిర్వహించబోయే పోటీల్లో పెద్ద సంఖ్యలో యువతులు, మహిళలు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేస్తామన్నారు. సమావేశంలో డివైఎఫ్ఐ నగర ఉపాధ్యక్షులు విజయ్, నగర సహాయ కార్యదర్శి దిలీప్, నాయకులు జగదీష్, ఉదయ్ పాల్గొన్నారు.

భారీ స్కోరు దిశగా ఆంధ్ర

-మహీప్ కుమార్ ద్విశతకం, గిరినాథ్‌రెడ్డి సెంచరీ

ప్రజాశక్తి - కడప

కడప లోని వైయస్ రాజారెడ్డి ఎసిఎస్ స్టేడియంలో జరుగుతున్న సీకే నాయుడు ట్రోఫీ క్రికెట్ మ్యాచ్ లో ఆంధ్ర జట్టు బ్యాట్స్‌మె న్లు మహీప్ కుమార్ డబల్ సెంచరీ(240/ నాటౌట్), గిరినాథ్ రెడ్డి సెంచరీ(113) పరుగులు చేయడంతో మొదటి ఇన్నింగ్స్ లో ఆంధ్ర జట్టు రెండవ రోజు ఆట ముఖ్య సమయానికి 121 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 417 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఒక వికెట్ నష్టానికి 68 పరుగుల ఓవర్ నైట్ స్కోర్ తో రెండవ రోజు బ్యాటింగ్ ప్రారంభించిన ఆంధ్ర జట్టు ఆట ముగిసిన సమయానికి 121 ఓవర్లలో ఆరు వికెట్లు నష్టానికి 417 పరుగులు చేసింది. ఆ జట్టులోని కే. మహీప్ కుమార్ బ్యాటింగ్లో అద్భుతంగా రాణించాడు. 354 బంతులను ఎదుర్కొని 27 ఫౌండరీలు, 3 సిక్సర్ల సహాయంతో 240(నాట్ అవుట్) పరుగులు చేసి అజయంగా నిలిచాడు. అదే జట్టులోని మరో బ్యాట్స్మెన్ గిరినాథ్ రెడ్డి 156 బంతులను ఎదుర్కొని 15 బౌండరీల సహాయంతో 113 పరుగులు చేశాడు. చండీగఢ్ జట్టులోని మహమ్మద్ ఆషాద్ 4 వికెట్లు తీసుకున్నాడు. ఆంధ్ర జట్టు మొదటి ఇన్నింగ్స్ లో 231 పరుగుల ఆదిత్యంతో కొనసాగుతుంది.

సెంచరీలు సాధించిన క్రీడాకారులు

ముస్లిములు ఏకం కావాలి

కడప అర్బన్ : జిల్లాలో ఉన్న ముస్లిం మైనార్టీల సమస్యల పరిష్కారం కోసం పార్టీల కతీతంగా ఏకం కావాల్సిన అవసరం ఎంతైన ఉందని సంఘ సేవకులు సలావుద్దీన్ పిలుపునిచ్చారు. వైవి స్ట్రీట్‌లోని తన కార్యాలయంలో సోమవారం విలేక రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ముస్లిము సమ స్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. సమస్యలు ఒకరు,ఇద్దరితో పరి ష్కారం కాదన్నారు. వ్యక్తిగత విభేదాలను పక్కన బెట్టి అందరు కలిసి కట్టుగా ఎదుర్కోవాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు. అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, వ్యాపారులు, ఆధ్యాత్మిక గురువులతో త్వరలో సమావేశాన్ని ఏర్పాటు చేసి అందరి సూచనల మేరకు ముందుకెళ్లాల్సిన అవసరముందని చెప్పారు. త్వరలో తేదీ, వేదిక ప్రకటిస్తామన్నారు.

మాట్లాడుతున్న సలావుద్దీన్

ప్రజా సంక్షేమమే ధ్యేయం

కడప అర్బన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో జన సంక్షేమమే ధ్యేయమని, ఉప ముఖ్యమంత్రి ఎస్. బి. అంజాద్ బాష అన్నారు. సోమవారం స్థానిక వైఎస్ఆర్ ఆడిటోరియంలో మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ పెన్షన్ కానుక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ పెన్షన్ కానుక వారోత్సవాలు సంక్రాంతి పండుగ ముందుగానే వచ్చిందని పేర్కొన్నారు.

గండికోటలో సినీ స్టూడియో నిర్మించాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

గండికోటలో సినిమా స్టూడియో నిర్మిస్తే అటు సినీ పరిశ్రమ విస్తరిం చడమే కాకుండా ఉపాధి అవకాశాలు పెరిగి జిల్లా మరింత అభివృద్ధి చెందు తుందని గండికోట రాజవం శీయులు పెమ్మసాని ప్రభాకర్ నాయుడు అభిప్రా యపడ్డారు. సోమవారం రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ కార్యదర్శి కొండూరు జనార్దన్ రాజు ఆధ్వర్యంలో గండికోట 900వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని కడప నగరం హోటల్ గ్రాండ్ ఇన్‌లో అతిథులతో కలిసి గండికోట ఫోటోల ప్రదర్శన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గండికోటకు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ఒబెరాయ్ హోటల్స్ రావడం, స్టార్ హోటళ్లు, విల్లాల నిర్మాణమయ్యే అవకాశాలు పెరిగాయన్నారు. ఇప్పటికే కోటలో సినిమా షూటింగ్లు జరుగుతున్నాయని, స్టూడియో నిర్మిస్తే ఆ ప్రాంతం దశ మారుతుందన్నారు. సంస్థ చీఫ్ ప్యాట్రన్ లయన్ మానస చిన్నపరెడ్డి మాట్లాడుతూ వెడ్డింగ్ షూట్లతోపాటు గండికోటలో తరుచూ వివాహాలు, షార్ట్ ఫిల్ము నిర్మిస్తున్నారని, ఫ్రీ కోట్ టెంట్ల ద్వారా పెద్ద ఎత్తున పర్యాటకులకు వసతులు కల్పిస్తూ స్థానికులు ఆదాయం పొందుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ప్యాట్రన్ పద్మప్రియ చంద్రారెడ్డి, గ్రాండ్ ఇన్ హోటల్ అధినేత చిన్నప్పరెడ్డి, పండ ట్రావెల్స్ అధినేత సయ్యద్, లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ ఆర్.రంగనాథరెడ్డి, గౌరీశంకర్లు పలువురు టూరిజం అభిమానులు పాల్గొన్నారు.

అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

కడప : ప్రజా సమస్యల పరిష్కారార్థం ఏర్పాటు చేసిన 'స్పందన' కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అధికా రులను జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో స్పందన కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు జెసి సాయికాంత్ వర్మ, డిఆర్ఒ గంగాధర్ గౌడ్, ట్రైనీ కలెక్టర్ రాహుల్ మీనా, డామా, డిఆర్‌డిఎ పీడీలు యదుభూషన్ రెడ్డి, పెద్దిరా , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రామ మోహన్, నరసింహులు, చంద్రమోహన్ హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జమ్మలమడుగు బి.సి. కాలనీకి చెందిన గంజికుంట శ్రీదేవి తన స్థలాన్ని ఆన్ లైన్ చేయించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.

చంద్రన్న పాలన రావాలి

కడప అర్బన్ : రాష్ట్రంలో వైసిపి పాలనపోయి చంద్రన ముఖ్యమంత్రి కావాలని టిడిపి నాయకులు పేర్కొన్నారు. నగరంలోని 9,10 వడివిజన్ లో తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వేంకటెష్ యాదవ్, పార్టీ వార్డ్ ఇన్‌ఛార్జి జి.విశ్వనాధ్ రెడ్డి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి వి.ఎస్ అమీర్ బాబు, నగర అధ్యక్షులు సానపురెడ్డి శివ కొండారెడ్డి, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి వికాష్ హరికృష్ణ మాట్లాడుతూ లక్షలాది ఎస్సీ, ఎస్టీ ల ఎదుగులకు, చేయూతఃకు కేటాయించిన రూ 7వేల కోట్లును నవరత్నాలు కు మళ్ళించడం క్షమించరాని ద్రోహం అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి సానపు రెడ్డి రవిశంకర్ రెడ్డి, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్,వార్డ్ ఇన్చార్జ్ మేకల పులయ్య, అధికార ప్రతినిది అమ్మిరి బాలదాసు,బుర్రి రెడ్యేయ్య యాదవ్, నక్కల శివరామ్, రాష్ట్రనాయకులు యాటగిరి రాంప్రసాద్, వరప్రసాద్,మాసాపేట శివ, టిడిపి క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు పేనుబాల ప్రేమ్ కుమార్, తెలుగు మహిళ నాయ కురాలు మురికినాటి సునీతా,పెయ్యాల ప్రణవతి, వరదా పార్వతి, పాల్గొన్నారు.

యువకుడి మృతదేహం లభ్యం

వల్లూరు : మండల పరిధిలోని అదినిమ్మయపల్లి ఆనకట్ట వద్ద ఆదివారం సాయంత్రం గల్లంతైన కనపర్తి సుదర్శన్‌రెడ్డి (26) మృతదేహం సోమవారం లభ్యమైంది. ఎస్‌ఐ విష్ణువర్ధన్ రెడ్డి ఇచ్చిన వివరాల మేరకు.. కమలాపురం మండ లం కోగటం గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు సరదాగా గడపడానికి ఆదిని మ్మాయిపల్లి ఆనకట్ట వద్దకు వచ్చారు. వీరిలో సుదర్శన్‌రెడ్డి ప్రమాదశాత్తు కాలుజారి పెన్నా నదిలో పడిపోయాడు. జాలర్లు మస్తాన్, మనోజ్ సాయంతో మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు. మృదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కడప రిమ్స్‌కు తరలించారు.

కెవికి కుళాయి ఏర్పాటు చేయాలి

కడప : కడపలోని కేంద్రీయ విద్యాలయానికి మున్సిపాలిటీ నీటి కుళాయి వసతి కల్పించాలని కెవి పేరెంట్స్ అసోసియేషన్ నాయకులు జితేంద్ర కోరారు. సోవ ంవారం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్ చంద్ కు వినతి పత్రం అంద జేశారు. స్పందించిన కమిషనర్ మూడు రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆ మేరకు మున్సిపల్ ఇంజినీర్లకు కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు.

కంప చెట్లు తొలగింపు

- ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - ముద్దనూరు

ముద్దనూరు-జమ్మలమడుగు రహదారిలోని రైల్వేగేట్ సమీపంలో ఉన్న బస్సు రోడ్డు వంతెనపై ఏపుగా పెరిగిన కంపచెట్లను సోమవారం అధికారులు తొలగించారు. 'అల్లుకున్న కంపచెట్లు తొలగించరా..!' అనే శీర్షిక ఆదివారం 'ప్రజాశక్తి'లో కథనం ప్రచురితమైంది. ఇందుకు ఆర్‌అండ్‌బి అధికారులు స్పందించారు. సమస్య పరిష్కారంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కంపచెట్లను తొలగించగా శుభ్రంగా ఉన్న వంతెన

పురపాలక అభివృద్ధికి కృషి : చైర్మన్

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పులివెందుల మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కష్టపడి, ఆదాయాన్ని పెంచేలా పనిచేయాలని మున్సిపల్ ఇన్‌ఛార్జి వైయస్ మనోహర్‌రెడ్డి, చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ కోరారు. మున్సిపల్ కార్యాలయంలో సోమవారం బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023-24కు సంబంధించి బడ్జెట్ సమావేశాన్ని నిర్వహించారు. మున్సిపల్ ఆదాయ వనరులపై వారు చర్చించారు. మున్సిపాలిటీకి వచ్చే పోలిస్తే ఖర్చు ఎక్కువగా ఉందన్నారు. వచ్చే ఆదాయం కరెంట్ బిల్లులకు, జీతభత్యాలకు సరిపోతోందని తెలిపారు. మిగతా వాటికి సంబంధించి ఆదాయం పెంపుదలకేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. కరెంట్ బిల్లు తగ్గించేందుకు సోలార్ సిస్టం ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందించాలని వారు సూచించారు. సోలార్ బిగిస్తే కరెంట్ బిల్లు తగ్గి ఆదాయం పెరిగే మార్గం ఉందని వివరించారు. పట్టణంలో ప్లాస్టిక్ వాడకం ఎక్కువైందని, దాన్ని నివారించేందుకు జరిమానా విధించాలన్నారు. ఖాళీ స్థలాలపైనా ఉన్న అక్రమ కుళాయిలు కనిపెట్టి గుర్తించి వాటికి పన్నులు విధించాలన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ హఫీజ్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చైర్మన్ వరప్రసాద్, వైఎస్ మనోహర్‌రెడ్డి

ఫెన్సింగ్‌లో సిబిఐటి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - చాపాడు

స్థానిక సిబిఐటి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు నంద్యాలలో స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫెన్సింగ్ రాష్ట్రస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు ఆ కళాశాల కరస్పాండెంట్ వి.జయచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఫెన్సింగ్‌లో ఇపిఐ విభాగంలో ప్రథమ సంవత్సరం సివిల్ విభాగానికి చెందిన నాగ అపర్ణ రజత పతకాన్ని సాధించిందన్నారు. గ్రూప్ ఇపిఐ విభాగంలో నాగ అపర్ణ, మనీషా కాంస్య పతకం సాధించినట్లు వివరించారు. రాష్ట్రస్థాయిలో తమ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపడం పట్ల ప్రిన్సిపల్ శ్రీనివాసులరెడ్డి వారిని అభినందించారు.

విశ్వజ్యోతి విద్యార్థి సౌత్‌జోన్ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

విశ్వజ్యోతి హైస్కూలు విద్యార్థి సౌత్‌జోన్ పోటీలకు ఎంపిక కావడం ఎంతో ఆనందంగా ఉందని ఆ పాఠశాల కరస్పాండెంట్ మాధవి తెలిపారు. స్థానిక పాఠశాలలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కోవెలకుంట్లలో జరిగిన రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో తమ విద్యార్థి టి.సతీష్ అద్భుత ప్రతిభ కనబరిచినట్లు పేర్కొన్నారు. సౌత్‌జోన్ పోటీలు ఈ నెల 12,13,14 తేదీల్లో ఉంటాయన్నారు. ప్రిన్సిపల్ కిరణ్ మాట్లాడుతూ విశ్వజ్యోతి స్కూల్ విద్యార్థులు మరెన్నో క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. విద్యార్థిని పాఠశాల సిబ్బంది, పిఇటి సంజీవరాయుడు అభినందించారు.

గల్ల పరీక్ష చేయించుకోవడం ఉత్తమం

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

జలుబు, దగ్గు, జ్వరం ఉన్నవాళ్లు గల్ల పరీక్ష చేయించుకోవడం మం చిదని అడిషనల్ డిఎంహెచ్‌ఒ ఖాదర్‌వలి సూచించారు. నేషనల్ టిబి సర్వే కార్యక్రమాన్ని సోమవారం ఆయన మండలంలోని డి. నేలటూరు సచివాలయం పరిధిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బరువు తగ్గడం, ఆకలి తక్కువగా ఉన్నవాళ్లు, గర్భిణులు, బివి, షుగర్, క్యాన్సర్ రోగులు తప్పకుండా టిబి గల్ల పరీక్ష చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టిబి సూపర్‌వైజర్లు బ్రహ్మారెడ్డి, సురేష్, ఎఎన్ఎం శారద, ఎంఎల్‌హెచ్ పి నాగవేణి, ఆశా వర్కర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఎపి రెడ్డి సంఘం కార్యవర్గ సభ్యులుగా జగన్

ప్రజాశక్తి - దువ్వూరు

ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నారుపల్లె జగన్‌మోహన్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం తిరుపతిలోని రెడ్డి భవనంలో నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తనను రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా రెడ్డి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు నరేష్‌కుమార్‌రెడ్డి, నూతనంగా ఎన్నికైన రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి వెంకటశివారెడ్డి నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘంలోని సీనియర్ నాయకులకు, అధ్యక్షులకు ధన్యవాదాలు తెలిపారు. ఎపి రెడ్డి సంఘం బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని జగన్ మోహన్‌రెడ్డి తెలిపారు.

మరిచిపోయిన బ్యాగ్ అప్పగింత

మైదుకూరు : గిద్దలూరు నుండి మైదుకూరుకు వచ్చేందుకు సోమవారం ఉదయం నరసింహారెడ్డి అనే వ్యక్తి తన బ్యాగుతో పాటు గిద్దలూరులో ఆర్‌టిసి బస్సు ఎక్కాడు. ఫోను రావడంతో మార్గమధ్యంలో బస్సు దిగి వెళ్లిపోయాడు. విషయం గ్రహించిన నరసింహారెడ్డి మైదుకూరులో ఉన్న తన స్నేహితుడు చంద్రమోహన్‌కు సమాచారమిచ్చాడు. వెంటనే చంద్రమోహన్ ఆర్‌టిసి కంట్రోలర్ పాయింట్ దగ్గర ఉన్న ఎడిసి లక్ష్మయ్య దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన డ్యూటీలో ఉన్న కండక్టర్‌కు ఫోన్ చేసి బ్యాగును స్వాధీనం చేసుకోమని సూచించారు. అనంతరం ఆ బ్యాగును కండక్టరు ఎడిసి లక్ష్మయ్యకు అందజేశాడు. లక్ష్మయ్య బ్యాగును చంద్రమోహన్‌కు అప్పగించారు. బాధితుడు ఎడిసి లక్ష్మయ్యకు, హెడ్ కానిస్టేబుల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

వాల్మీకి విగ్రహ ఏర్పాటుకు అనుమతివ్వాలి

పులివెందుల రూరల్ : పట్టణంలో వాల్మీకి విగ్రహం ఏర్పాటు చేసేందుకు అనుమతినివ్వాలని పుర చైర్మన్ వరప్రసాద్‌కు వాల్మీకి పులివెందుల నియోజక వర్గ అధ్యక్షులు అంబకపల్లె బాలుడు వినతిపత్రాన్ని అందజేశారు. ఆ మేరకు సోమవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ చాంబర్‌లో ఆయనను కలిశారు. అనంతరం వరప్రసాద్ మాట్లాడుతూ సానుకూలంగా స్పందించారని తెలిపారు

ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

కడప అర్బన్ : నగరంలోని సింహపురి కాలనీలో ఉన్న లిటిల్ ఓక్స్ ప్లే స్కూల్‌లో సోమవారం ముందస్తున్న సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంతరించి పోతున్న మన తెలుగు సంస్కృతి సంప్రదాయాలని ప్రోత్సహించేలా చిన్నారులతో వేయంచిన వివిధ వేషధారణలు ఆకట్టుకున్నాయి. చిన్నారులు ముగ్గులు వేయడం, గాలిపటాలు ఎగురవేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అమర్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా సాంస్కృతిక కార్యక్రమాలు, సంప్రదాయాలకు సంబంధించిన కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. సంక్రాంతి పండుగ గురించి చిన్నారులకు వివరించామన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రావణి, ఉపాధ్యాయులు టి.అరుణ, మాధురి, హరిప్రియ, సులోచన, విద్యార్థులు పాల్గొన్నారు.

గాలిపటాలు ఎగురవేస్తున్న చిన్నారులు

డంపింగ్ యార్డా.. ఆట స్థలమా..?

ప్రజాశక్తి - వేంపల్లె

స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆటస్థలం డంపింగ్ యార్డును తలపిస్తోంది. విద్యార్థుల శారీరక, మానసిక ఉల్లాసానికి ఏర్పాటు చేసిన ఆటస్థలం వారికి ఉపయోగపడడంలేదు. విద్యార్థులు ఆటలు ఆడేందుకు ఇబ్బందికరంగా ఉంది. నాడు-నేడులో భాగంగా వేంపల్లెలోని జిల్లా పరిషత్ బాలుర, బాలికల పాఠశాల పాత భవనాలను పగులగొట్టారు. ఆ మట్టి, రాళ్లను ఆటస్థలంలో గుట్టలుగా వేశారు. మట్టి, రాళ్ల ఆట స్థలంలోనే వేయడంతో అది కుదించుకుపోయింది. విద్యార్థులు అక్కడున్న రాళ్ల తట్టుకుని ఆటలు ఆడే సమయంలో కిందపడి గాయపడుతున్నారు. బాలుర, బాలికల పాఠశాలు ఒకే చోట ఉండడంతో ఆటస్థలం సరి పోవడంలేదు. అలాగే బాలికల పాఠశాల ఎదురుగానే మట్టి కుప్పలు, రాళ్ల గుట్టలు ఉన్నాయి. ప్రతి రోజు తెల్లవారుజామునే ఉద్యోగులు, ప్రజలు, విద్యార్థులు, యువత వాకింగ్ చేయడానికి అధిక సంఖ్యలో ఆటస్థలంలోకి వెళతారు. వాకింగ్ సమయంలో కొందరు వృద్ధులు, మహిళలు కిందపడిపోయిన సందర్భాలు అనేకం. విద్యాశాఖ అధికారులు దీనిపై దృష్టి పెట్టకపోవడం శోచనీయం. కాంట్రాక్టులు మట్టిని దూర ప్రాంతాలకు తరలించాల్సి ఉండగా, ఆటస్థలంలోనే వేస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆటస్థలంలో ఉన్న మట్టి, రాళ్లను తొలగించి విద్యార్థులకు అసౌకర్యం లేకుండా చేయాలని పలువురు కోరుతున్నారు.

ఆటస్థలంలో కనిపిస్తున్న రాళ్లు, మట్టి

గ్రామ స్వరాజ్యాన్ని తీసుకొచ్చిన వ్యక్తి జగన్ : ఎంపీ

మాట్లాడుతున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

గ్రామ సచివాలయాల ద్వారా సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ స్వరాజ్యాన్ని తీసుకొచ్చారని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి తెలిపారు. స్థానిక వైఎస్ఆర్ ఆడిటోరియంలో సోమవారం నియోజకవర్గ వైసిపి నాయకులు, సచివాలయాల నూతన కన్వీనర్లు, వాలంటీర్ల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రజలకు ఏదైనా సమస్య వస్తే ఆ వార్డు వాలంటరీలు సచివాలయానికి తీసుకెళ్లి పరిష్కరిస్తున్నారని తెలిపారు. సిఎం జగనన్న చేస్తున్న మంచిని మన మందరం కలిసి ప్రజల్లోకి బలంగా తీసుకెళదామని ఆయన పిలుపునిచ్చారు. పులివెందుల ప్రాంతంలో వైయస్సార్ మెడికల్ కళాశాలను ఏర్పాటు పనులు చురుగ్గా సాగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో పులివెందుల మున్సిపల్ ఇన్‌ఛార్జి వైయస్ మనోహర్ రెడ్డి, నలపరెడ్డిపల్లె బలరాంరెడ్డి, పుర చైర్మన్ వరప్రసాద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప. ఎపి పౌరసరపాల శాఖ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి. మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్, లింగాల మండలం అంబకపల్లి బాబురెడ్డి, వేముల మండలం సాంబశివారెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కంచర్ల సర్వోత్తమరెడ్డి, జడ్పిటిసి మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

అన్ని రకాల రుణాలు మంజూరు

- ఆప్కాబ్ చైర్‌పర్సన్ మల్లెల ఝాన్సీ

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

జిల్లా సహకార సంఘం ద్వారా ప్రజలకు అన్ని రకాల రుణాలను అందిస్తున్నట్లు ఆప్కాబ్ రాష్ట్ర చైర్‌పర్సన్ మల్లెల ఝాన్సీ పేర్కొన్నారు. డిసిసి బ్యాంకు ప్రస్తుతం అభివృద్ధిపథంలో నడుస్తోందన్నారు. తన స్వగృహంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ చిరు వ్యాపారులకు, సన్న, చిన్నకారు రైతులకు స్వల్ప, మధ్యతరహా పరిశ్రమలకు తమ బ్యాంకు ద్వారా రుణ వసతిని కల్పిస్తున్నామన్నారు. వైఎస్సార్ యంత్ర పథకం ద్వారా రైతులకు ఆధునిక వ్యవసాయ పనిముట్లను అందించడంతోపాటు ఇళ్ల నిర్మాణాలకు, వాహనాల కొనుగోళ్లకు ప్రత్యేక రుణాలు ఇస్తున్నామన్నారు. బంగారు నగలపై కూడా అతి తక్కువ వడ్డీకి నిబంధనల ప్రకారం ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎపిజిబి లింగా పురం, తాళ్లమాపురం అధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి, సుబ్బారెడ్డి, సిఒఒ శేఖర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆప్కాబ్ చైర్‌పర్సన్ మల్లెల ఝాన్సీ

అక్రమ కంచెను తొలగించాలి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

స్థానిక ముద్దనూరు రోడ్డులో ఉన్న పంతంగి రామన్నరావు ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో అక్రమంగా వేసిన కంచెను తొలగించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వినయ్ కుమార్ డిమాండ్ చేశారు. విద్యార్థి, యువజన సంఘాల అధ్వర్యంలో సోమవారం అక్రమంగా వేసిన కంచెను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడా మైదానం అన్యాక్రాంతం అవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. యథేచ్ఛగా ఆక్రమణకు గురవుతున్నా అధికారులు చూడలేకున్నారని తెలిపారు. అక్రమంగా కంచె వేయడంపై ఎంఇఒ, ప్రొద్దుటూరు డిప్యూటీ డిఇఒను ఫోన్‌లో సంప్రదించగా, కంచె వేసేందుకు అనుమతి ఇవ్వలేదని చెప్పారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ కంచెను తొల గించాలని, లేని పక్షంలో విద్యార్థులు, యువకులు, స్థానిక ప్రజలతో కలిసి పిఆర్ క్రీడా మైదానం పరిరక్షణ ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

అక్రమంగా వేసిన కంచెను పరిశీలిస్తున్న నాయకులు

ప్రభుత్వాస్పత్రుల్లో ప్రసవాలు సురక్షితం

చాపాడు : భోజన దాతను సన్మానిస్తున్న వైద్య సిబ్బంది

పులివెందుల టౌన్ : పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న వైద్యులు, నిర్వాహకులు

ప్రజాశక్తి - ఖాజీపేట

ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాలు సురక్షితమని పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఎస్.ముబీన్ పేర్కొన్నారు. పిహెచ్‌సిలో ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం గర్భిణులకు పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శీతాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఇచ్చే ఆహారం, గుడ్డు ప్రతి రోజు తినాలని తెలిపారు. కార్యక్రమంలోమండల ఆరోగ్య విస్తరణ అధికారులు మాచనూరు రాఘవయ్య,, బి.నాగభూషణం, సిహెచ్ఒ వెంకటసుబ్బమ్మ, ఆశా నోడల్ పర్సన్ అరుణకుమారి, సూపర్‌వైజర్ కృష్ణప్రియ, ఆశా కార్యకర్తలు దేవి, కౌసల్య, మేరీ పాల్గొన్నారు.

పులివెందుల టౌన్ పులివెందుల ప్రాంతీయ ఆస్పత్రిలో గర్భిణులకు మానవతా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పౌష్టికాహారం పంపిణీ చేశారు. ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆ సంస్థ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర బేకరీ యజమాని కేశవ్‌రెడ్డి సహకారంతో పండ్లు, బ్రెడ్ పౌష్టికాహారాన్ని ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ లక్ష్మిప్రియ, మానవతా సంస్థ చైర్మన్ డివి కొండారెడ్డి అందజేశారు. కార్యక్రమంలో మానవతా సంస్థ సభ్యులు హరిశ్చంద్రారెడ్డి, నారాయణరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సదాశివారెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, సుబ్బరాయుడు, విశ్వనాథరెడ్డి, గంగిరెడ్డి, ఆసుపత్రి సిబ్బంది, స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షులు రాజు, సభ్యులు హరీష్, శివ పాల్గొన్నారు.

చాపాడు : గర్భిణులు పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని వైద్యాధికారి రాజేష్ తెలిపారు. స్థానిక పిహెచ్‌సిలో సోమవారం 60 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ క్రమం తప్పకుండా వైద్యులతో పరీక్షలు చేయించుకోవాలి సూచించారు. ప్రతి ఒక్కరూ తల్లిబిడ్డ సంరక్షణ కార్డులో నమోదు చేయించుకోవాలన్నారు. అల్లాడుపల్లె గ్రామానికి చెందిన గోసుల తిరుపాలయ్య గారి మధుసూదన్‌రెడ్డి, లలిత దంపతులు గర్భిణులకు అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా వారిని వైద్యసిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ వీరేంద్ర సింగ్, సుబ్బారెడ్డి, సిహెచ్ఒ రాముడు, సూపర్‌వైజర్ సరస్వతి, సిబ్బంది భాస్కర్, రమేష్, నారాయణరెడ్డి, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎర్రగుంట్ల : ఎర్రగుంట్ల మున్సిపాలిటీ పరిధిలోని రాణివనం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్థానిక మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గర్భిణులకు, రోగులకు పండ్లు, బ్రెడ్, బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. మానవతా స్వచ్ఛంద సంస్థ సభ్యుల ఆర్థికసాయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆ సంస్థ చైర్మన్ రఘురామిరెడ్డి తెలిపారు. ఆపరేషన్ సమయంలో రక్తం అవసరమైతే మానవతా స్వచ్ఛంద సంస్థ సభ్యులను సంప్రదించవలసిందిగా ఆయన కోరారు. కార్యక్రమంలో డాక్టర్ పద్మావతి, డాక్టర్ జ్యోష్న, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు గంగాధర్‌రెడ్డి, సంస్థ సభ్యులు షర్ఫుద్దీన్, సాంబశివారెడ్డి, ఆరోగ్యశాఖ సిబ్బంది గర్భిణులు, ప్రజలు పాల్గొన్నారు.

హాస్టళ్లలో సమస్యలు పరిష్కరించాలని వినతి

వినతిపత్రాన్ని అందిస్తున్న సిఐటియు సభ్యులు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ మెస్ ఛార్జీలు పెంచాలని, అంగన్వాడీ, హెల్పర్స్ కోర్కెలు, సమస్యలు పరిష్కరించాలని ఆ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పులివెందుల ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో ఉప తహశీల్దార్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ బద్వేల్ ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి సలీమా మాట్లాడుతూ అంగన్వాడీ ,మినీ అంగన్వాడీ,హెల్పర్స్ పేద ప్రజలకు ఆహారం, విద్య అందించడానికి అనేక రకాల సేవలు చేస్తున్నారని తెలిపారు. కరోనా కాలంలో కూడా ఇంటింటికి తిరిగి గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందించారని తెలిపారు. అలాంటి వర్కర్లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్కువ వేతనాలు ఇస్తూ వెట్టిచాకిరి చేయిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పులివెందుల ప్రాజెక్టు పరిధిలో సాంకేతిక కారణాలవల్ల నిలిచిపోయిన అంగన్వాడీ వర్కర్స్ వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న సీమంతపు బిల్లులను చెల్లించాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు అంగన్వాడీ యూనియన్ పులివెందుల ప్రాజెక్టు నాయకులు పద్మ, లక్ష్మీదేవి, రిపికా, సుజాత, కిరణ్మయ్య, సుధ, పుష్పమణి, లావణ్య, చంద్ర, కళావతి, వెంగమాంబ పాల్గొన్నారు

ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాలి

- జడ్‌పిటిసి రవికుమార్‌రెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

స్థానిక కడప-పులివెందుల-గండి రోడ్డులో జరిగే రోడ్డు విస్తరణలో భాగంగా జనవరి చివరికి అధికారులు వేసిన మార్కింగ్ వరకు ఇళ్లను తొలగించుకొని పనులు పూర్తి చేసుకోవాలని జడ్‌పిటిసి రవికుమార్‌రెడ్డి సూచించారు. సోమవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వేంపల్లెలో రోడ్డు విస్తరణ పనులు మమ్మురంగా జరుగుతున్నట్లు తెలిపారు. మెయిన్ రోడ్లల్లో ఉన్న ఇంటి యజమానులు అందరూ అధికారులు వేసిన మార్కింగ్ వరకు ఇంటి భవనాలను తొలగించుకోవాలని కోరారు. అండర్ డ్రయినేజి, వాటర్ గ్రిడ్ పనులకు సంబంధించిన కడప-పులివెందుల-గండి రోడ్లల్లో పనులు మొదలుపెట్టనున్నట్లు తెలిపారు. సంక్రాంతి తర్వాత తొలగించకపోతే వారి భవనాలను రోడ్డు భవనాల శాఖ అధికారులు జెసిబితో తొలగిస్తారని హెచ్చరించారు. అభివృద్ధి పనులు చేపట్టేందుకు సహకరించాలని కోరారు.

సమస్యల పరిష్కారానికే గడప గడపకూ : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - జమ్మలమడుగు

క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 13వ వార్డులో సోమవారం ఆయన అధికారులతో కలిసి గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళారీ వ్యవస్థ లేకుండా సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు అందించాలనే ఉద్దేశంతో జగన్ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. 13వ వార్డుల్లో ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి గడపలో ఉన్న సభ్యులతో ఆత్మీయంగా పలకరిస్తూ వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటిని పరిష్కరించే దిశగా అడుగులేస్తున్నారు. ముఖ్యంగా ఇంటి స్థలాలు ఇవ్వలేదని, గృహ నిర్మాణాలు మంజూరు కాలేదని మహిళలు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఇందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వేల్పుల శివమ్మ, 13వ వార్డు కౌన్సిలర్ మునిసుబ్బారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ వంగదొడ్డి సింగరయ్య, కౌన్సిలర్ పోచిరెడ్డి, డైరెక్టర్ మార్బుల్ శీను, పార్టీ నాయకులు ఉప్పలపాడు యోబు, మాజీ కౌన్సిలర్ జనార్ధన్, మహమ్మద్ రఫీ, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.



మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి - ముద్దనూరు

మండలంలోని ఓబుళాపురం గ్రామానికి రోడ్డు వేసేందుకు సోమవారం మాజీ ఎంపిపి మునిరాజా రెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజల రాకపోకల సౌకర్యం కోసం రోడ్డు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తాడిపత్రి ప్రధాన రహదారి నుండి ఓబుళాపురం గ్రామానికి వెళ్లేందుకు 1.800 కిలో మీటర్లు ఇఎపి, ఎఐఐబి నిధులు రూ.3.57 కోట్లతో రోడ్డు నిర్మిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, నాయకులు లక్ష్మీనారాయణరెడ్డి, నవకాంత్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, సోమేశ్వరరెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

భూమి పూజ చేస్తున్న మాజీ ఎంపిపి మునిరాజారెడ్డి

జగన్‌కు ఓటమి భయం

- పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి పేర్కొన్నారు. స్థానికంగా సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ అభద్రతాభావంతో కొట్టుమిట్టాడుతున్నారని తెలిపారు. జిఒ నంబర్ 1 విడుదల చేయడం అప్రజాస్వామికమన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ప్రజలు గొంతెత్తకుండా చేసే కుట్రగా పేర్కొన్నారు. ఎన్‌టిఆర్ చైతన్యయాత్ర, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, చంద్రబాబు, జగన్ పాదయాత్రలు కూడా రహదారులపైనే నిర్వహించిన విషయాన్ని జగన్ మరిచిపోవడం దురదృష్టకరమన్నారు. సభలకు, సమావేశాలకు భద్రత కల్పించలేని ప్రభుత్వం ఒక ప్రభుత్వమేనా అని ఆగ్రహించారు. అప్రజాస్వామికమైన చీకటి జిఒ 1ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

ఆర్థికసాయాన్ని అందజేస్తున్న వైసిపి నాయకులు

వైఎస్ఆర్ బీమా పేదలకు వరం

ప్రజాశక్తి - జమ్మలమడుగు

వైఎస్ఆర్ బీమా పేదలకు ఒక వరం లాంటిదని జమ్మలమడుగు మున్సిపాలిటీ 10వ కౌన్సిలర్ ఎ.సలోమి, మున్సిపల్ కో- ఆప్షన్ సభ్యులు గజ్జల లక్ష్మయ్య పేర్కొన్నారు. పట్టణంలోని 10వ వార్డు సచివాలయ పరిధిలోని పాముల ఓబులేసు భార్య సుబ్బలక్ష్మికి సోమవారం లక్ష రూపాయలను వైఎస్ఆర్ బీమా కింద అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వైఎస్ఆర్ బీమా పథకంతో ఎంతోమంది పేదలు ప్రయోజనం పొందుతున్నారని తెలిపారు. ఇంటి పెద్దను కోల్పోయిన పాముల ఓబులేసు కుటుంబానికి తమ ప్రభుత్వం ఆసరాగా ఉంటుందన్నారు. పాముల ఓబులేసు కుటుంబానికి తాము ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి, ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశ పెడుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రాగిమాను చాంద్ బాబా అలీ, జి.కిరణ్, ఈశ్వరయ్య, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

కారు, స్కూటర్ ఢీ : యువకుడి మృతి

ప్రజాశక్తి - చెన్నూరు

స్థానిక పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాజంపేట బైపాస్ రోడ్డులో ఆదివారం రాత్రి చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా.. మరొకరు గాడపడినట్లు ఎస్ఐ ఎస్.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఎస్ఐ వివరాల మేరకు.. కడప నగరానికి చెందిన షేక్ ఖలీల్ బాషా, పటాన్ అబ్దుల్ రహీం స్కూటర్‌పై ఇర్కాన్ సర్కిల్ వైపు వస్తుండగా, ఎదురుగా వస్తున్న కారు ఢీకొంది. ఈ ప్రమాదంతో షేక్ ఖలీల్ బాషా (26) అక్కడికక్కడే మతి చెందాడు. గాయపడిన అబ్దుల్ రహీమ్‌ను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు దర్యాప్తు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

చెరువులో ఇరుక్కొని మరొకరు..

ప్రజాశక్తి - మైదుకూరు

మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని చిన్నయ్యగారిపల్లె గ్రామానికి చెందిన అన్నపురెడ్డి శివారెడ్డి (50) ఆదివారం సాయంత్రం చెరువులో ఇరుక్కుని మృతి చెందాడు. ఆయనకు భార్య రామలక్ష్మమ్మ, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. ముక్కొండ వైపు పశువులను మేపుకొనుటకు వెళ్లిన శివారెడ్డి అక్కడే ఉన్న చెరువులో ఇరుక్కున్నాడు. ఈత రాకపోవటం వల్ల ఊపిరాడక మృతి చెందాడని స్థానికులు తెలిపారు. సోమవారం ఉదయం గమనించిన స్థానికులు విషయాన్ని పోలీసులకు తెలిపారు. పోలీసుల కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కోడి పందెం స్థావరంపై దాడులు

- 15 మంది అరెస్టు, నగదు స్వాధీనం

వేంపల్లె : మండలంలోని అలిరెడ్డిపల్లె పంచాయతీ పరిధిలో ఉన్న కోడి పందెం స్థావరంపై పోలీసులు దాడి చేసినట్లు ఎస్ఐ తిరుపాల్ నాయక్ చెప్పారు. సోమవారం సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎస్ఐలు తిరుపాల్ నాయక్, రఘురాం పోలీసు సిబ్బందితో దాడులు చేశారు. కోడి పందెం ఆడు తున్న 15 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుండి రెండు కోళ్లు, రూ. 20వేల 500 స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తిరుపాల్ నాయక్ తెలిపారు.దాడుల్లో కానిస్టేబుళ్లు శివ చైతన్య, రమేష్ పాల్గొన్నారు.